# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 321 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 18 జులై 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# ధరణి అక్రమాలపై సిట్




**తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం**

**ఇక పంచాయితీల నిధులను నేరుగా బ్యాంకులో జమ**

**ట్రెజరీలో జమచేసే నిబంధన ఎత్తివేసిన కేబినేట్**

**జగిత్యాల జిల్లా డిగ్రీకాలేజీలో పోస్లు భర్తీకి ఆమోదం**

**పటాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్లకు భూ కేటాయింపు**

**బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునకు ఆమోదం**

**దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు- సీతారామల అంచనా వ్యయాల పెంపు**

**హైదరాబాద్, జులై 17 నమస్తే ఉదయం**

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడుగంటలపాటు సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ధరణిపై దర్యాప్తునకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడంతో పాటు ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు వీలుగా పలు కొత్త పోస్టుల భర్తీకి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే, పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన భూమిని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక కారణాలు, ప్రయాణికులకు మరింత లబ్ది చేకూర్చేలా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు ప్రతిపాదనకు కూడా మంత్రిమండలి

..మిగతా 2లో



# పట్టాలెక్కిన తొలి హైడ్రోజన్ రైలు

**జెండా ఊపి ప్రారంభించిన మోదీ**

**రూ. 5 నుంచి రూ. 25 మధ్యే చార్జీలు**

**2,600 మంది ప్రయాణించే ఛాన్స్**

**న్యూఢిల్లీ, జులై 17 నమస్తే ఉదయం)**

దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ప్రారంభమైంది. ప్రధాని మోదీ తన చేతుల మీదుగా పచ్చజెండా ఊపి ట్రైన్ ప్రారంభించారు. జూలై 17న ఉదయం 11 గంటల సమయంలో హర్యానాలోని జింద్–సోనిపత్ మార్గంలో భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ ఆధారిత రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఎలాంటి కార్బన్ ఉద్గారాలను విడుదల చేయని ఈ ట్రైన్‌తో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరనుంది. కేవలం రూ. 5 నుండి ఈ రైలులో ఛార్జీలు ప్రారంభమవుతాయి. ఛార్జీలు కేవలం రూ. 5 నుండి ప్రారంభమై రూ. 25 వరకు ఉంటాయి. ఈ హైడ్రోజన్ రైలు ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణ అవకాశాన్ని అందించనుంది. దీని ప్రారంభ ఛార్జీ, అనేక రైల్వే స్టేషన్లలోని

..మిగతా 2లో

# పార్లమెంట్‌కు కీలక బిల్లులు



**రాజ్యాంగ సవరణ బిల్లులపై ఉత్కంఠ**

**జులై 20 నుంచి 13 వరకు సభలు**

**న్యూఢిల్లీ, జులై 17 నమస్తే ఉదయం)**

దేశ అత్యున్నత చట్టసభ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం అజెండాను ఖరారు చేసింది. సమావేశాల్లో భాగంగా కేంద్రప్రభుత్వం పలు కీలక చట్టాలను చేయనుంది. జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు, 2026.. వందేమాతరం ,జనగణమన పడుతున్నప్పుడు ఉద్దేశపూర్వకంగా అవమానించడం లేదా అంతరాయం కలిగించడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించేలా ఈ బిల్లును రూపొందించారు. విదేశీ విరాళాల

..మిగతా 2లో

# 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్, జులై 17 నమస్తే ఉదయం)**





రాష్ట్రంలో ఇప్పటి వరకూ సర్ పక్రియ 60 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని సుల్తాన్పూర్, ఐలాపూర్, పటాన్ చెరులో బీఎల్వోలు నిర్వహిస్తున్న సర్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. సర్ పక్రియపై బీఎల్వోలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శిబిరాల వద్ద వివిధ పార్టీలకు చెందిన వారు ఉండటాన్ని గమనించి.. మీకు పార్టీ నుంచి గుర్తింపు కార్డులు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో పెట్టుకొని పక్రియను కొనసాగించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం అయిందని తెలిపారు. పీఎల్వో, బీఎల్వోల సహకారంతో సర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే.. సూపర్ వైజర్‌లను అడిగి తీసుకోవాలన్నారు.

# మళ్లీ కరోనా కలకలం..!

**రాష్ట్రంలో 13 పాజిటివ్ కేసులు**

**పుణే ల్యాబ్ కు కొన్ని శాంపిల్స్**

**పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం - మంత్రి సత్యకుమార్**



2

# వచ్చేస్తోంది.. ప్లాస్టిక్ కరెన్సీ

**తొలుత రూ. 10, రూ. 20 నోట్ల మొదలు**

**ఇప్పుడున్న ఈ నోట్లు ఆపేసాక చెలామణీలోకి**

**ఆర్బీఐలోని బీఆర్బీఎన్పీఎల్ కీలక ప్రకటన**



2

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సభకు

# హైకోర్టు అనుమతి

**సరూర్‌నగర్ స్టేడియంలో సభ నిర్వహణ**

**పోలీసుల అనుమతి నిరాకరణతో హైకోర్టు అనుమతి**



**హైదరాబాద్, జులై 17 నమస్తే ఉదయం)**

బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'బీఆర్ఎస్ యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. శనివారం నాడు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో సభ నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు షరతులతో కూడిన అనుమతిని హైకోర్టు ఇచ్చింది. సభ రోజు హైవేను బ్లాక్ చేయొద్దని విచారణ సందర్భంగా ధర్మాసనం ఆదేశించింది. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించొద్దని పేర్కొంది. పోలీసుల సూచనలు పాటించాలని

..మిగతా 2లో


# ఓటు లేకుంటే పౌరసత్వం లేనట్లు కాదు

**పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు ఈసీకి లేదు**

**ఈసీ జాబితా తయారీకి మాత్రమే పరిమితం**

**బీహార్ ఎస్ ఐ ఆర్ తీర్పులో స్పష్టం చేసాం**

**ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు**



2

# వచ్చేస్తోంది.. ప్లాస్టిక్ కరెన్సీ

**న్యూఢిల్లీ, జులై 17 నమస్తే ఉదయం)**

భారత్ ఆర్థిక వ్యవస్థలో మరో కీలక యుగం ప్రారంభంకానుంది. నోట్ల రద్దు వరకు ఆన్‌లైన్ పేమెంట్ గురించి పెద్దగా తెలియదు. కానీ ఇప్పుడు జేబులో డబ్బులు పెట్టుకొని తిరిగే వారి సంఖ్య భారీగా తగ్గిపోయింది. బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటే చాలా చేతిలో మొబైల్ అందులో డిజిటల్ పేమెంట్ యాప్ ఉంటే దేశమంతా చుట్టి రావచ్చు. అయితే డిజిటల్ చెల్లింపులు ఎంత పెరుగుతున్నప్పటికీ ఫిజికల్ కరెన్సీ ప్రాధాన్యత కూడా ఏమాత్రం తగ్గడం లేదు. అందుకే ఏటా కోట్ల రూపాయల నోట్లు వివిధ కారణాలతో రద్దు చేయాల్సి వస్తోంది. అందుకే కరెన్సీలో మార్పులకు ఆర్బీఐ శ్రీకారం చుట్టింది. పది రూపాయలు, ఇరవై రూపాయలు ఇప్పుడున్న నోట్లను పూర్తిగా ప్రింటింగ్ ఆపేసి సరికొత్తగా ప్లాస్టిక్ కరెన్సీని చెలామణిలోకి తీసుకురానున్నట్టు చెబుతోంది. ఆర్బీఐ తరపున నోట్లు ముద్రించే విభాగంలో బీఆర్‌బీఎస్పీఎల్ కీలక ప్రకటన చేసింది.ప్లాస్టిక్ కరెన్సీకి కావాల్సిన ముడిసరకు సరఫరా కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ముడిసరకు సరఫరా చేసేందుకు చేసేందుకు టెండర్లను పిలిచి అధికారికం ప్రక్రియ ప్రారంభించింది. ఈ విభాగంలో ఆసక్తి ఉన్న కంపెనీలు ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొవచ్చు. పాలిమర్ నోట్లనే ప్లాస్టిక్ నోట్లు అంటారు. వీటిని పాలిమర్ షీట్లపై ముద్రిస్తారు. ఇది ఫిల్మ్‌లా ఉంటుంది. ఇది చాలా గట్టిగా దృఢంగా ఉ ంటుంది. దీనిపై పూత పూసి నోట్లకు సంబంధించిన వివరాలు ముద్రిస్తారు. దీన్ని డూప్లికేట్ చేయడానికి లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. దీనికి ఒక వైపు చిన్న పలక మాదిరిగా పెడతారు. అందులో నోట్‌కు సంబంధించిన వివరాలు పొందుపరుస్తారు. దీని వల్ల ఇది ఫేక్ కాదని గుర్తించవచ్చు. అలాంటి వివరాలు లేకుంటే అది ఫేక్ అని నిర్ధారణకు రావచ్చు. ముందు పాలిమర్ నోట్లను పది, ఇరవై రూపాయల కెరన్సీతో ప్రారంభిస్తారు. ఇవి చాలా ఎక్కువ జనాలు వాడతారు. నార్మల్‌గా వీటి తయారీ ఖర్చు కూడా ఎక్కువగా ఉంటుంది. త్వరగా పాడైపోతాయి. అందుకే ముందుగా వాటినే ప్రయోగాత్మకంగా చలామణిలోకి తీసుకొస్తారు. ఇలా చేయడం వల్ల ప్లాస్టిక్ నోట్ల పని తీరుపై ఒక సరైన అవగాహన వస్తుంది. ఇది విజయవంతం అయితే మిగతా నోట్లను కూడా ఈ విధానంలో ముద్రిస్తారు. త్వరలోనే పాలిమర్ నోట్లను తీసుకురాబోతున్నట్టు గత నెలలో జరిగిన ద్రవ్యవిధాన ప్రకటనలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆయన చెప్పిన నెల రోజుల తర్వాత పాలిమర్ షీట్ల కోసం ఆర్బీఐ టెండర్లను పిలిచింది. దీని ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పాలిమర్ సప్లై చేసే కంపెనీలు ఈ టెండర్‌లలో పాల్గొనవచ్చు. అయితే ప్రక్రియ ఇప్పుడు అధికారికంగా ప్రారంభమైనప్పటికీ జనాల చేతికి ప్లాస్టిక్ కరెన్సీ వచ్చే సరికి చాలా సమయం పట్టవచ్చు.

**ఆర్బీఐ పాటించే ప్రక్రియ ఏంటీ?**

ఇప్పుడు ఆసక్తి ఉన్న కంపెనీల నుంచి ముడిసరకు కోసం ఆసక్తిని తెలపాలని మాత్రం చెప్పారు. తర్వాత టెండర్ల ప్రక్రియ ఉంటుంది. అనంతరం టెక్నికల్ పరిశీలన ఉంటుంది. మోడల్‌ను పరీక్షిస్తారు. దాన్ని భద్రతను పరిశీలిస్తారు. పైలట్ ప్రాజెక్టు కింద పది రూపాయలు, ఇరవై రూపాయల నోట్లతో చెలామణిలోకి తీసుకొస్తారు. ఇప్పుడు ఉన్న కరెన్సీతోపాటు ప్లాస్టిక్ కరెన్సీ కూడా అందుబాటులోకి తెస్తారు. కొంతకాలం పరిశీలించి అప్పుడు ఒక నిర్ణయం తీసుకుంటారు. భారత్‌లో ప్లాస్టిక్ నోట్ చెలామణిలోకి తీసుకురావాలనే ఆలోచన 2009లో మొదలైంది. 2012లో పది రూపాయ నోట్లతోనే దీన్ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇలా ముద్రించిన నోట్లను వివిధ పరిస్థితుల్లో ప్రయోగించాలని 2014లో భావించారు. తర్వాత వివిధ కారణాలతో ప్రాజెక్టును ఆపేశారు. మళ్లీ 2026లో ప్రక్రియను మొదలు పెట్టారు. ఓవైపు డిజిటల్ చెల్లింపులు భారీగానే జరుగుతున్నాయి. అదే సమయంలో కరెన్సీ ప్రాధాన్యత తగ్గేదేలే అన్నట్టు ఉంది. 2026లో 42.86 కోట్ల రూపాయల నగదు దేశంలో చెలామణి అవుతోంది. అందుకే ఇందులో కోట్ల రూపాయల విలువైన కరెన్సీ వివిధ కారణాలతో నాశనమవుతోంది. వీటిని మళ్లీ ముద్రించేందుకు కోట్ల రూపాయలు ఆర్బీఐ ఖర్చు చేయాల్సి వస్తోంది.

**ప్లాస్టిక్ కరెన్సీ ప్రయోజనాలు ?**

ఎక్కువ కాలం మన్నిక అయ్యే ప్లాస్టిక్ కరెన్సీ తీసుకు వస్తే ఆర్బీఐపై భారం తగ్గుతుందని ఆలోచన ఉంది. ఇప్పుడు ఉన్న కరెన్సీ కంటే నాలుగైదు సంవత్సరాలు ఎక్కువ కాలం చెలామణిలో ఉంటాయి. నీటిలో త్వరగా పాడయ్యే పరిస్థితి ఉండదు. నోటు త్వరగా నాశనం కాదు. ఇందులో భద్రతా ఫీచర్స్ కారణంగా ఫేక్ చేయడానికి కూడా వీలు ఉండదు. ఈ విషయంలో ఆర్బీఐ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్లాస్టిక్ కరెన్సీతో వచ్చే సమస్యలేంటి? పాలిమర్ కరెన్సీ నోట్ల విషయంలో కూడా చాలా అనుమానాలు ఉన్నాయి. భారత్ వంటి ఉష్ణ ప్రాంతంలో ప్లాస్టిక్ కరెన్సీ మనుగడ అంత ఈజీ కాదు. ఇప్పుడు దీనికి కావాల్సిన ముడి పదార్థాన్ని విదేశాల నుంచి తెప్పించుకోవాలి. ఇది ఖరీదుతో కూడుకున్న వ్యవహారం. వాటిని భరించి పాలిమర్స్ కరెన్సీ తీసుకొచ్చినా... ఇప్పుడు ఉన్న ఏటీఎంలు, నోట్ల లెక్కింపు యంత్రాలు అన్నింటినీ మార్చాల్సి ఉంటుంది. ఇది బ్యాంకులకు భారం కానుంది. పాలిమర్స్ నోట్లు మడిచినప్పుడు ముడతలు పడుతున్నాయే ఫిర్యాదు చాలా దేశాల్లో ఉంది. దీన్ని కూడా అధిగమించాల్సి ఉంటుంది. అయితే ప్రారంభ ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ కాలక్రమేణా ఆ ఖర్చు తగ్గుతుందని చెబుతున్నారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో పాలిమర్ కరెన్సీ చెలామణిలో ఉ ంది. దీన్ని మొదట తీసుకొచ్చింది మాత్రం ఆస్ట్రేలియా. ఇక్కడ 1988లోనే తొలిసారిగా అమల్లోకి వచ్చింది. తర్వాత అక్కడ వాటి ప్రయోజనాలను గుర్తించిన బ్రిటన్, కెనడా, సింగపూర్, న్యూజిలాండ్, వియత్నాం, మలేషియా, బ్రూనై వంటి 40 దేశాల్లో ఈ ప్లాస్టిక్ కరెన్సీ వాడుకలో ఉంది.

## ధరణి అక్రమాలపై విచారణకు సిట్

**మొదటి పేజీ తరువాయి...**

ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ పల్లెల స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా చట్టంలోని సెక్షన్ 70(3)ను సవరించనున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులు, సొంత ఆదాయంప్రభుత్వ ట్రెజరీలో జమ అయ్యేవి. దీనివల్ల అత్యవసర గ్రామ వికాస పనులకు నిధులు డ్రా చేయడం సర్పంచులు లేదా స్థానిక అధికారులకు ఆలస్యమయ్యేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీతో సంబంధం లేకుండా నేరుగా సదరు గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతాలోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు ఆమోదం లభించింది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ చట్ట సవరణను తక్షణమే అమలుల్లోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయనుంది. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ధి పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రయత్నాలను ప్రభుత్వం ముమ్మరం చేసింది.

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సభకుహైకోర్టు అనుమతి

**మొదటి పేజీ తరువాయి...**

ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రాష్ట్ర యువతకు అనేక హామీలు ఇచ్చారని బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు చెబుతున్నారు. ఆ సమయంలో సరూర్‌నగర్ స్టేడియం నుంచే వారు యూత్ డిక్లరేషన్ ప్రకటించారని వెల్లడిస్తున్నారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో వాగ్దానాలను యువతకు ఇచ్చారని అంటున్నారు. నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వారిని మోసం చేస్తోందని ఆరోపిస్తున్నారు.

## ఓటు లేకుంటే పౌరసత్వం లేనట్లు కాదు

**న్యూఢిల్లీ, జులై 17 నమస్తే ఉదయం)**

ఓటరు జాబితాలో పేరు లేకపోవడం వల్ల ఎవరూ పౌరసత్వాన్ని కోల్పోరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరసత్వాన్ని నిర్ధారించే అంతిమ అధికారం భారత ఎన్నికల సంఘానికి లేదని తేల్చి చెప్పింది. ఓటర్ల జాబితా నుండి తొలగించినంత మాత్రాన పౌరసత్వాన్ని కోల్పోరని బీహార్ ఎస్ ఐ ఆర్ తీర్పులోనే తాము స్పష్టం చేశామని కోర్టు పేర్కొంది. ఎస్ ఐ ఆర్ నుండి మినహాయించిన వ్యక్తుల అప్పీళ్లను విచారించడానికి ఏర్పాటు చేసిన అప్పీలేట్ ట్రిబ్యునల్లలో విచారణ ప్రక్రియను క్రమబద్ధీకరించాలని కోరుతూ ప్రసేన్‌జిత్ బోస్ దాఖలు చేసిన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఒక వ్యక్తి భారత పౌరుడా? కాదా? అని నిర్ధారించే తుది అధికారం ఈసీకి లేదని, ఓటరు జాబితాలో పేరు లేకపోవడం అనేది కేవలం ఆ వ్యక్తికి ఓటు హక్కు లేదని మాత్రమే సూచిస్తుంది. అంతేతప్ప, అది పౌరసత్వాన్ని రద్దు చేసే పత్రం కాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపు వల్ల పౌరసత్వం పోతుందని, దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని కొందరు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, ఈ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, తప్పుగా పేర్లు తొలగింపునకు గురైన వారి కోసం సరైన అప్పీల్ వ్యవస్థ ఉండాలని కోర్టు సూచించింది. ఎన్నికల ప్రక్రియ కోసం ఈసీ చేసే వెరిఫికేషన్ కేవలం జాబితా తయారీకి మాత్రమే పరిమితమని స్పష్టం చేసింది.

**ఓటు లేని వారికి సంక్షేమ పథకాలు కట్!**

బెంగాల్ లో ఓటర్ల జాబితాలో ఓటు హక్కు కోల్పోయిన వారు 19 అప్పీలేట్ ట్రిబ్యునళ్ల ముందు 34 లక్షల అప్పీళ్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.. ఇప్పటివరకు చాలా తక్కువ అప్పీళ్లు సుమారు 38,000 మాత్రమే పరిష్కరించారు. వాటిలో కనీసం 70 శాతం అప్పీళ్లు అనుమతించారు. అప్పీళ్లు పెండింగ్‌లో ఉండగానే, ఓటర్ల జాబితా నుండి తొలగించిన వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద ప్రయోజనాలను, అన్నపూర్ణ యోజన వంటి సంక్షేమ పథకాలను నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఆ వ్యక్తులకు కుల ధృవీకరణ పత్రాలను కూడా నిరాకరిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకి తెలిపారు. ఈ సందర్భంగా ఒక వ్యక్తిని ఓటర్ల జాబితా నుండి తొలగించిన తర్వాత, వారి పౌరసత్వ స్థితిని నిర్ధారించడానికి కేంద్రానికి దరఖాస్తు చేసుకోవడం ఈసీఐ విధి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. పశ్చిమ బెంగాల్ ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లతో పాటు ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తున్నారన్న పిటిషన్ ను విచారణ జరపాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ణయించింది.

# రైతులకు సాగునీరు ఇవ్వడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

**జూరాల ప్రాజెక్టు, గూడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ల కాలువలను పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు.**

**పంటలు వేసుకునేందుకు సాగునీటిని వెంటనే విడుదల చేయాలి**

**కాలువల్లో చెట్లు, జమ్ము తొలగించలేని చేతగాని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రైతాంగాన్ని అవమానించడమే.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 18నమస్తే ఉదయం)**





రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు కష్టాలు మొదలయ్యాయని, పంటలు వేసుకునేందుకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు. శుక్రవారం ధరూర్ మండలంలోని జూరాల ప్రాజెక్టుతో పాటు గూడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ల కింద ఉన్న కాలువలను పార్టీ నాయకులు, రైతులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రిజర్వాయర్లను సందర్శించి, ప్రస్తుతం అందులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్తిగా దెబ్బతిన్న జూరాల రైట్ మెయిన్ కెనాల్‌ను పరిశీలించిన ఆయన, వెంటనే దానికి మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను కోరారు. కాలువలను పరిశీలిస్తున్న సమయంలో అక్కడ ఉన్న మహిళా కూలీలను హనుమంతు నాయుడు పలకరించగా.. "మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి" అంటూ వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ... "గూడ్డెందొడ్డి రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1 టీఎంసీ నీటి సామర్థ్యం ఉన్నప్పటికీ, రైతులు పంటలు వేసుకునేందుకు కాలువలకు నీళ్లు ఇవ్వలేని చేతగాని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని మండిపడ్డారు. కనీసం కాలువల్లో పెరిగిన చెట్లను, జమ్మును తొలగించేందుకు కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని ఆయన విమర్శించారు. సాగునీరు ఇవ్వాలని రైతులు, ప్రతిపక్షాలు అడుగుతుంటే.. 'కేటీఆర్, హరీష్ రావులను కోసి రక్తం చల్లితే పంటలు పండుతాయా?' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రైతాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే." అని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందించిన ఘనత బీఅర్ఎస్ పార్టీదే అని ఆయన గుర్తుచేశారు. 24 గంటల ఉ చిత విద్యుత్, పెట్టుబడి సాయం (రైతుబంధు), రైతుబీమా వంటి ఎన్నో పథకాలతో రైతులను రాజును చేస్తే.. రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క స్కీం కూడా సరిగ్గా అమలు కావడం లేదని విమర్శించారు. ఎప్పటికప్పుడు నీళ్లిచ్చి పంటలను కాపాడిన కేసీఆర్ పాలనను నేడు రైతులు కోరుకుంటున్నారని అన్నారు. వెంటనే నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి, రైతులు పంటలు వేసుకునేందుకు రిజర్వాయర్ల నుండి కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని బాసు హనుమంతు నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, అల్వపాడు ప్రతాప్, శ్రీనివాస్ గౌడ్, సీ.కే. రంగన్న, చిన్నపాడు ఆంజనేయులు, ధర్మ రావు, బీచుపల్లి, లాలప్ప, మోనేష్ మారోజు, వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, కావాలి గోపి, గోవిందు, రాము, రజిని బాబు, నరసింహులు, సుభాష్ రంగారెడ్డి, వెంకటేష్, రమేష్, మాలిక్, ప్రవీణ్, కృష్ణ, మోహన్, భీమేష్, ఆంజనేయులు, నాగేష్, ఈరన్న, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్, హరికృష్ణ, వీరేష్, జయన్న, వెంకటప్ప, శివ, నాగరాజు, కళ్యాణ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మళ్లీ కరోనా కలకలం..!

**అమరావతి జులై 17 నమస్తే ఉదయం)**

కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొత్తగా కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదవడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. తక్షణమే అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 26 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం 13 కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. కడప జిల్లా 8, గుంటూరులో 3, విశాఖ, కాకినాడ జిల్లాల్లో ఒక్కో కేసు గుర్తించారు. వేర్వేరు ప్రాంతాల్లో కేసులు నమోదైనా, ఒకేచోట గుంపుగా బయటపడలేదని వైద్యారోగ్యశాఖ వెల్లడించింది. కరోనా వచ్చిన వారంతా హోం ఐసోలేషన్ లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ కేసుల్లో నలుగురు మరణించినట్లు ఆరోగ్య శాఖ వర్గాలు ధ్రువీకరించాయి. వారంతా కరోనాతోపాటు.. పలు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన బాధితుల్లో ముగ్గురు ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉండగా, ఇతరులు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఇటు మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌లో కొవిడ్ కలకలం రేగింది. నిన్న కరోనా లక్షణాలతో వచ్చిన ఒక వ్యక్తికి వైద్యులు చికిత్స అందించి హోం ఐసోలేషన్‌కు పంపించారు. ఎయిమ్స్‌లో ప్రత్యేక ఫీవర్ వార్డును ఏర్పాటు చేశారు. మరోవైపు జ్వరం కేసుల దృష్ట్యా జిజిహెచ్ వైద్యులు కూడా అప్రమత్తమయ్యారు. ఆసుపత్రి వర్గాలు ఇప్పటికే 250 ఆర్టీపీసీఆర్ కిట్లను సిద్ధం చేసి... అనుమానితులకు కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## పట్టాలెక్కిన తొలి హైడ్రోజన్ రైలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ ఛార్జీల కంటే కూడా తక్కువ. ఈ రైల్లో మొత్తం 10 కోచ్‌లు ఉంటాయి. జింద్- సోనిపత్ మధ్య దాదాపు 90 కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లోనే పూర్తి చేస్తుంది. ఈ రైలు మార్గంలో 11 చోట్ల ఆగుతుంది. రోజుకు సుమారు 2,600 మంది ప్రయాణికులను తీసుకెళ్లనుంది. దీనిని స్వదేశీ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి చేశారు. ఇది సాంప్రదాయ ఓవర్‌హెడ్ విద్యుత్ తీగలు లేకుండా నడుస్తుంది. కార్బన్ ఉద్గారాలను విడుదల చేసే డీజిల్ రైళ్లలా కాకుండా.. ఈ హైడ్రోజన్ రైలు కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. దీంతో పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. ఈ రైలును నడపడానికి అవసరమైన గ్రీన్ హైడ్రోజన్‌ను జింద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్లాంట్ నుండి సరఫరా చేస్తారు. సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ఈ ప్రాజెక్ట్‌లో అధునాతన భద్రతా ఫీచర్లు కూడా ఉన్నాయి. విలాసవంతమైన సీట్లు ఉంటాయి. హైడ్రోజన్ లీక్ డిటెక్టర్లు, ఫ్లేమ్ డిటెక్షన్ సిస్టమ్‌లు, నిరంతర వెంటిలేషన్, ఆటోమేటెడ్ హైడ్రోజన్ షట్-ఆఫ్ మెకానిజమ్‌లు, లోకోమోటివ్ పైలట్‌ల కోసం రియల్-టైమ్ హెల్త్ మానిటరింగ్ వంటివి ఉన్నాయి. అత్యంత సౌకర్యవంతంగా ఇందులో ప్రయాణం చేయవచ్చు.

## పార్లమెంట్‌కు కీలక బిల్లులు

**మొదటి పేజీ తరువాయి...**

నియంత్రణ సవరణ బిల్లు, 2026 విదేశీ నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఈ సవరణను తీసుకురానున్నారు. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు, 2026 ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం. వీటితో పాటు విక్షిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు (33 నుంచి 37కి) బిల్లు, ఆదాయపు పన్ను సవరణ బిల్లు, మరియు ఎంఎస్‌ఎంఈ రంగ అభివృద్ధికి సంబంధించిన సవరణ బిల్లులను సభ ముందు ఉంచనున్నారు.




## విద్యార్థులు ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు

**వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17నమస్తే ఉదయం)**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వ ఎంఏఎల్ డి డిగ్రీ కళాశాల విద్యార్థులు

ఇంటర్న్‌షిప్ లో భాగంగా కంప్యూటర్, ఏఐ టెక్నాలజీపై పాఠశాల విద్యార్థులకు థియరీతోపాటు ప్రయోగపూర్వకంగా అవగాహన కలిగేలా బోధించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు తరచూ గైర్హాజరైతే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అర్థం చేసుకోలేకపోతారని, ప్రతి నిత్యం వస్తేనే వివిధ పాఠ్యాంశాలపై మంచి పట్టు సాధించవచ్చన్నారు. వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, 2026-27 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుంచే జిల్లా టాపర్ ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ పాఠశాలలో అదనపు తరగతి గదులు కూడా నిర్మించడంతో ప్రవేశాలు ఇంకా పెరగాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విష్ణును ఆదేశించారు.

**యస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

అంతకుముందు 16వ వార్డ్ భీమ్ నగర్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 256కు సంబంధించి బిఎల్ ఓలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎవరికైనా రెండు ఓట్లు ఉంటే గుర్తించి వారు ఏదో ఒక చోటే మ్యాపింగ్ అయ్యేలా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఓటర్లకు ఇచ్చిన ఎన్నిమరేషన్ పత్రాలను పూరించాక తిరిగి తీసుకొని డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకే ఎన్నికల సంఘం ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, ఎన్నికల డిటీ ఉదయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ సునీత, తదితరులున్నారు.

# గగన్ పహాడ్‌లో ఘనంగా ఆధ్యాత్మిక మహా సభలు

## తెలంగాణ ప్రజలకు ఆధ్యాత్మిక చింతన ఎక్కువ : గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా



శ్రీ ధీరేంద్ర కృష్ణ స్వామీ జీ కి నమస్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల..



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల..



శ్రీ భాగేశ్వర ధామ్ పీఠాధిపతి శ్రీ ధీరేంద్ర కృష్ణ స్వామీ తో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల

బుద్వేల్, జూలై 17 నమస్తే ఉదయం)

తెలంగాణ ప్రజలకు ఆధ్యాత్మిక చింతన ఎక్కువ అని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. శ్రీ భాగేశ్వర్ ధామ్ సేవా సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ గగన్ పహాడ్ లో మూడు రోజుల పాటు జరుగనున్న దివ్య దర్బార్, సనాతన్ ధర్మ సమావేశాలలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా జై శ్రీరాం అంటు, జై శ్రీ బాలాజీ అంటు స్వయ ంగా నినాధాలు చేసి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి శ్రీ ధీరేంద్ర క్రిష్ణ స్వామీ హైదరాబాద్ కు రావడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ కాదు భాగ్యనగర్ కు వచ్చారని నేను బావిస్తున్నానన్నారు. ఆధ్యాత్మిక చింతన మంచిదని సూచించారు.



సమావేశంలో పాల్గొన్న భక్తులు

మొదటి రోజే సమావేశంలో పాల్గొన్న భక్తులను చూస్తుంటే సమావేశ ప్రాంగణంలో వేసిన పండాల్ లను పెద్దగా చేయాల్సిన అవసరం ఉందని అనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ భాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి శ్రీ ధీరేంద్ర క్రిష్ణ స్వామీ మాట్లాడుతూ, భక్తి మార్గంలో ఉన్న వారికి అనేక అవరోధాలు ఎదురౌతుంటాయని, వాటన్నింటిని అధిగమించి నిలబడగలిగితే మంచి జీవితం జీవించవచ్చన్నారు. భాగ్యనగర్ ప్రాంత ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన హనుమంతు కథ ను వినిపించారు. సమావేశంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో పాటు నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రొఫెసర్ ఎం కోదండ రామ్ ను కలసి సన్మానిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యమ కారులు

## తెలంగాణ ఉద్యమ నాయకులను గుర్తించాలి


బుద్వేల్, జూలై 17 నమస్తే ఉదయం)

తెలంగాణ ఉద్యమం సమయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పోరాటం చేసిన ఉద్యమ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతు త్వరలో రాజేంద్రనగర్ లో ఓ సమావేశం నిర్వహించనున్నట్లు విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ బి విద్యా సాగర్ తెలిపారు. అదే విషయమై శుక్రవారం ఆ నాటి తెలంగాణ జేఏసీ చైర్మన్, విద్యావేత్త ఎం కోదండరాం ను కలసి చర్చించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పనిచేసిన వారికి ప్రభుత్వం గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎం రాజు లు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య

బుద్వేల్, జూలై 17 నమస్తే ఉదయం)

ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్సాగర్ దర్గాఖలీజాన్ ప్రాంతంలోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. వివరాలను రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్ వెల్లడించారు. నార్సింగ్ ప్రాంతానికి చెందిన ప్రవీణ్ ( 27) గచ్చిబౌళి లోని ఐసీఐసీఐ బ్యాంకులో ప్రయివేటు ఉద్యోగి గా పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. లార్డ్స్ కాలేజీ సమీపంలో ఉన్న చెట్టుకు చీర తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృ తదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియ మార్చ్యూరికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ప్రవీణ్





గంజాయి విక్రయించడం, సేవించడం చేస్తున్న యువకుల అరెస్ట్

## గంజాయి విక్రయిస్తున్న, సేవిస్తున్న 12 మంది యువకుల అరెస్ట్

బుద్వేల్, జూలై 17 నమస్తే ఉదయం)

లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప పరిసరాలలో ఎండు గంజాయి ని విక్రయిస్తున్న కేసులో విక్రయిస్తున్న వారిని, సేవిస్తున్న వారిలో 12 మందిని మైలార్ దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీ లో ఉన్నారు. వారి నుంచి 8.5 కిలోల ఎండు గంజాయి, 13 సెల్ ఫోన్లు, ఒక కీ ప్యాడ్ ఫోన్, రూ. 5వేల నగదు, ఒక కత్తి, పెప్పర్ స్ప్రే, హోండా యాక్టివా మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను మైలార్దేవుపల్లి పోలీసులు వెల్లడించారు. ఎండు గం జాయి సప్లై చేస్తున్న ఒరిస్సాకు చెందిన హీరాలాల్ పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి విక్రయాలు చేస్తున్న లక్ష్మీగూడ లో నివాసం ఉండే రాజ్పుత్ ధన్జత్ సింగ్ అలియాస్ చోటు (25), అదే ప్రాంతం లో నివాసం ఉండే ధరంగుండు అభిషేక్ (21), హుడ్లే కిరణ్ కుమార్ (28), మదావత్ శ్రీశాంత్ (19), చింతల మల్లేశ్ (18), కాసా కళ్యాణ్ (18), షానావాజ్ లతో పాటు గంజాయి సేవిస్తున్న లక్ష్మీగూడ పరిసర ప్రాంతాలకు చెందిన అక్బర్ హుస్సేన్ (18), పెనసంద చుండె (30), దామర్లపల్లి చందు (22). బిచుకుండె సంగమేశ్ (19), నటికారి చందు (19), మహ్మద్ అర్మాన్ (17) లను అదుపులోకి తీసుకున్నారు.

## చిన్నపాటి వర్షానికే జలమయం..

### రంగంలోకి దిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త తుమ్మల నర్సింహులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17 నమస్తే ఉదయం)



శుక్రవారం సాయంత్రం గద్వాల పట్టణంలో కురిసిన స్వల్ప వర్షానికే రోడ్లన్నీ జలమయంగా మారాయి. చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతున్న రహదారులతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిపై మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త తుమ్మల నర్సింహులు తక్షణమే స్పందించారు. సమస్య ఉన్న ప్రాంతానికి స్వయంగా చేరుకుని, దగ్గరుండి రోడ్ల మరమ్మతు పనులను పర్యవేక్షించారు. డ్రైనేజీలు బ్లాక్ కాకుండా, నీరు సజావుగా సాగిపోయేలా తగిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నర్సింహులుతో పాటు 28వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్, నాయకులు రవిరెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధిలో విశిష్ట సేవలకు నాబార్డ్ డీడీఎం పాపసాని మనోహర్ రెడ్డికి ప్రశంసా పురస్కారం

హైదరాబాద్,జూలై17నమస్తే ఉదయం)

నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జోగులాంబ గద్వాల,వనపర్తి జిల్లాల నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్(డిడిఎం)పాపసాని మనోహర్ రెడ్డికి 2025--26 సంవత్సరంలో గ్రామీణాభివృద్ధి రంగంలో విశిష్ట సేవలందించినందుకు "ప్రశంసా పురస్కారం (అప్రిసియేషన్ అవార్డు)"ప్రదానం చేశారు.ఈ గుర్తింపు నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం ప్రధాన మహాప్రబంధకులు(చీఫ్ జనరల్ మేనేజర్) బి.ఉదయ్ భాస్కర్ నాయకత్వంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ &గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానాకిశోర్,ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నవీన్ నికోలస్,ఐఏఎస్,పాఠశాల విద్యాశాఖ కమిషనర్ &డైరెక్టర్,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రాంతీయ డైరెక్టర్ చిన్మయ్ కుమార్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమహాప్రబంధకులు మరియు స్లబీసీ చైర్మన్ నీలేష్



ద్వివేది,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమహాప్రబంధకులు ఎం.రవీంద్రబాబు,కెనరా బ్యాంక్ ముఖ్యమహాప్రబంధకులు కళ్యాణ్ ముఖర్జీ తదితర ప్రముఖులు,నాబార్డ్ ఉన్నతాధికారులు మరియు వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.జోగులాంబ గద్వాల మరియు వనపర్తి జిల్లాల్లో గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలకు పాపసాని మనోహర్ రెడ్డికి ఈ అవార్డు లభించింది.ముఖ్యంగా ఏరోపోనిక్ విధానంలో కుంకుమ(సాఫ్రన్)సాగు ప్రోత్సాహం, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఫపోస్)ఏర్పాటు మరియు బలోపేతం,అమరచింత చేనేత నేయకారుల అభివృద్ధికి తీసుకున్న ప్రత్యేక చర్యలు,అలాగే రైతుల ఆదాయాన్ని పెంపొందించే,గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేసే అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆయన విశేష కృషి చేశారు.ఈ సందర్భంగా నాబార్డ్ ఉన్నతాధికారులు మాట్లాడుతూ...పాపసాని మనోహర్ రెడ్డి అంకితభావం,వినూత్న ఆలోచనలు, సమర్థవంతమైన కార్యాచరణను ప్రశంసించారు. జిల్లాల్లో వివిధ ప్రభుత్వశాఖలు,బ్యాంకులు,రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , ఇతర భాగస్వామ్య సంస్థలతో సమన్వయం సాధించి నాబార్డ్ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ ప్రశంసా పురస్కారం గ్రామీణాభివృద్ధి,వ్యవసాయంలో నవీన సాంకేతికతల ప్రోత్సాహం,రైతుల ఆదాయ వృద్ధి,గ్రామీణ ఉపాధి అవకాశాల విస్తరణ మరియు సమగ్ర అభివృద్ధి పట్ల నాబార్డ్ నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న అధికారులను ప్రోత్సహించే ఒక గౌరవప్రదమైన గుర్తింపుగా నిలిచింది.



సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఈ ఆర్ ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్‌లైన్ చేయడంలో వేగం పెంచాలి

### ఈఆర్‌ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్ , జూలై 17 నమస్తే ఉదయం) :

ఓటరు నమోదు జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏఈఆర్ ఓ మల్లారెడ్డి తో కలసి సూపర్వైజర్లతో ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గం పరిధిలో 6,35,283 మంది ఓటర్లుండగా, మనం 6,35,281 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సకాలంలో వారి ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని ఆన్ లైన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 2,39, 653 మంది ఓటర్లకు చెందిన ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి వారి నుంచి తీసుకుని ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు.

**అత్తాపూర్ సర్కిల్ లో.....**

అత్తాపూర్ సర్కిల్ లోని 249 పోలింగ్ బూత్ లలో 2,93,744 మంది ఓటర్లుండగా, ఇప్పటి వరకు 1,03,479 మంది ఓటర్లకు సంభందించిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. మిగతా 1, 90, 265 ఓటర్లకు సంబందించిన ఎన్యుమరేషన్ ఫారాలను కూడా సకాలంలో పూర్తి చేసి తీసుకుని ఆన్లైన్ చేయించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ప్రతి రోజు కష్టపడి పనిచేయాలన్నారు. టీవీ





సమావేశంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్, బీ ఆర్ ఎస్ కాటెదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

## చలో సరూర్ నగర్ యువ సంగ్రామ సదస్సు ను విజయవంతం చేయాలి

బుద్వేల్, జూలై 17 నమస్తే ఉదయం) :

సరూర్ నగర్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం జరుగనున్న యువ సంగ్రామ సదస్సు ను విజయవంతం చేయడానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తరలివెళ్లనున్నట్లు ఆ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ తెలి పారు. ఈ విషయమై శుక్రవారం బాబుల్ రెడ్డినగర్ లో ఏర్పాటు చేసినన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు సరూర్ నగర్ స్టేడియంలో ఈ సదస్సు ఉంటుందన్నారు. ఎన్నికలకు ముందు 2023 మే 8న ఇదే సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ ని పిలిచి సభ ను పెట్టి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యోగం వచ్చేవరకు అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4వేలు నిరుద్యోగ బృతి ఇస్తామని, ప్రతి జిల్లాలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు. ఉన్నత విద్య కోసం వడ్డీలేని రుణాలు ఇస్తామని, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతులకు ఎలక్ట్రికల్ స్కూటర్లు అందజేస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీలను నేటికి నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. అందుకే శనివారం చలో సరూర్ నగర్ స్టేడియం పేరుతో సభ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభలో బీఆర్ఎన్ కార్యనిర్వాహఖ అధ్యక్షులు కేటీఆర్, మాజీ మంత్రి వి సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ యువ నేత, రాజేంద్రనగర్ నియోజకవరం ఇంచారి పి కార్తీక్ రెడ్డిలు పాల్గొంటారన్నారు. కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు నోముల రాము యాదవ్, కొం పల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, రూ.15వేల జరిమాన

బుద్వేల్, జూలై 17 నమస్తే ఉదయం)

స్నేహితునికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోగా, అడిగినందుకు అతణ్ని దారుణంగా హత్య చేసిన నిందితుడికి 10వ అడిషనల్ జిల్లా జడ్జి డి అపర్ణాదేవీ జీవిత ఖైదు తో పాటు రూ. 15వేల జరిమాన విదిస్తు తీర్పు వెలువడించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రిష్ణమూర్తి వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి నిస్సార్ అహ్మద్ (40) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చాడు. తమిళనాడు కు చెందిన ఇంతియాజ్ (35) తో పాటు మరి కొందరితో కలసి తోలు వ్యాపారం చేసేవాడు. వీరందరు మెహిదిపట్నం తో పాటు అత్తాపూర్ లో నివాసం ఉండేవారు. నిస్సార్ అహ్మద్ ఇంతియాజ్ కు వ్యాపారానికి సంబందించిన డబ్బులు ఇచ్చేది ఉంది. అడిగిన ప్రతి సారి రేపు మాపు అం టు దాటవేస్తు వచ్చాడు. వీరిద్దరు అత్తాపూర్ లోని క్లాసిక్ రెసిడెన్సీ లోని అపార్ట్మెంట్ లో నివాసం ఉం దేవారు. 2017 ఏప్రిల్ 20వ తేదీన రాత్రి డబ్బుల విషయమై నిస్సార్ అహ్మద్, ఇంతియాజ్ మధ్య గొడవ జరిగింది. డబ్బులు ఇవ్వమని గట్టిగా ఇంతియాజ్ అడగడంతో నిస్సార్ అహ్మద్ డోర్ స్టాపర్ గా పెట్టి ఉన్న రాయితో బలంగా కొట్టాడు. దీంతో సోఫా పై పడిపోయిన ఇంతియాజ్ పై అదే రాయితో పలుమార్లు కొట్టి మృతి చెందాడని నిర్ధారించుకున్న తర్వాత మృతదేహాన్ని బాత్రూమ్ లో పడవేసి ఇం టికి తాళం వేశాడు. వాచ్మెన్ కు తాను తిరిగి వస్తానని తెలిపి అక్కడి నుంచి బస్సులో బెంగుళూరు వెళ్లి పోయాడు. పోలీసులు వచ్చి పట్టుకుంటారని, అక్కడి నుంచి నాలుగు నెలల పాటు ముంబాయి కి వెళ్లాడు. అక్కడే పనిచేసుకుంటు ఉండిపోయాడు. ఇంతియాజ్ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో దుర్గంధం వెదజల్లడంతో అపార్ట్మెంట్ వాసులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృ తదేహాన్ని ఉస్మానియా మార్చ్యూరికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్య చేసి పారిపోయిన నిస్సార్ అహ్మద్ ను 2018 ఆగస్టు 30న పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు లో న్యాయమూర్తి శుక్రవారం నిందితునికి జీవిత ఖైదు విధించడంతో పాటు రూ. 15వేల జరిమాన విధిస్తు తీర్పునిచ్చారు.

## రైల్వే రంగంలో సరికొత్త విప్లవం

# హైటెక్ సిటీ 'అమృత్ స్టేషన్' ప్రారంభం

**రూ. 25,000 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**75 రైల్వే స్టేషన్ల రూపురేఖలు మార్చిన కేంద్ర ప్రభుత్వం**

**దేశంలోనే తొలి 'హైడ్రోజన్ ఆధారిత రైలు'కు పచ్చజెండా**

**శేరిలింగంపల్లి : జూలై 17, నమస్తే ఉదయం)**



దేశీయ రవాణా రంగంలో, ముఖ్యంగా రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద అత్యాధునిక హంగులతో పునరాభివృద్ధి చేసిన తెలంగాణలోని ప్రముఖ 'హైటెక్ సిటీ రైల్వే స్టేషన్'తో పాటు దేశవ్యాప్తంగా మొత్తం 75 'అమృత్ స్టేషన్లను' ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. పంజాబ్‌లోని జలంధర్ రైల్వే స్టేషన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం మోదీ ఈ ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా హర్యానా, చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని, దేశవ్యాప్తంగా సుమారు రూ.25,000 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. జలంధర్‌లో జరిగిన ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రి రవణిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. హైటెక్ సిటీలో కోలాహలం.. ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలు ప్రధాని ప్రారంభోత్సవానికి సమాంతరంగా హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో గత 12 ఏళ్లలో దేశ రైల్వే రంగం ఊహించని రీతిలో రూపాంతరం చెందిందని కొనియాడారు. కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా రోడ్డు, రైలు, వైమానిక రంగాల అనుసంధానానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజల అవసరాలకు అనుగుణంగా రైల్వేలను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే రూ. 40 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ ,శ్రీవాస్తవ స్వాగతోపన్యాసం చేస్తూ ప్రధాని ప్రారంభించిన 75 అమృత్ స్టేషన్లలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైటెక్ సిటీ స్టేషన్ ఒకటవ్వడం గర్వకారణమన్నారు. ఈ స్టేషన్‌ను కొత్త భవనం, మెరుగైన వెయిటింగ్ హాళ్లు, ఆధునిక సైనేజీలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. తెలంగాణలోని మిగిలిన రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తవుతాయని, రాష్ట్రంలో వేగవంతమైన విద్యుదీకరణ, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోందని సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ పేర్కొన్నారు.

**సందడిగా బహుమతుల ప్రధానోత్సవం..**
**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

ఈ పండుగ వాతావరణంలో జంట నగరాల పరిధిలోని ఆరు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీల విజేతలకు ప్రముఖులు బహుమతులు అందజేశారు. అలాగే హైటెక్ సిటీ అమృత్ స్టేషన్ బ్యాక్‌డ్రాప్‌తో నిర్వహించిన 'సెల్ఫీ పోటీ' విజేతలు కూడా ప్రైజులు అందుకున్నారు. స్థానిక కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక, జానపద నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.

**చరిత్ర సృష్టించిన దేశంలోనే తొలి 'హైడ్రోజన్ రైలు**

ఈ పర్యటనలో భాగంగా దేశ రైల్వే చరిత్రలోనే మైలురాయిగా నిలిచే మరో అద్భుత ఘట్టానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. హర్యానాలోని జింద్– సోనిపత్ మధ్య నడవనున్న భారతదేశపు మొట్టమొదటి 'హైడ్రోజన్ ఆధారిత రైలు'ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. సంపూర్ణ కాలుష్య రహితంగా నడిచే ఈ రైలు 'మేక్ ఇన్ ఇండియా' విజగాథకు నిదర్శనమని, దీని ద్వారా జింద్, హర్యానా ప్రాంతాలు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు తోపాటు శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మర్ ఇంటర్న్ షిప్ విజేతలకు బహుమతులు అందిస్తున్న సైబరాబాద్ సీపీ రమేష్..

## సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 'సమ్మర్ ఇంటర్న్‌షిప్ - 2026' ముగింపు వేడుకలు

**యువత నూతన ఆవిష్కరణలతో సమాజ మార్పునకు శ్రీకారం చుట్టాలి: సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్**

**శేరిలింగంపల్లి : జూలై 15, నమస్తే ఉదయం)**

సాంకేతికతను అందిపుచ్చుకుని, నూతన ఆవిష్కరణల ద్వారా సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను కనుగొనాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్, ఎస్‌సీఎస్‌సీ చైర్మన్ డా. ఎమ్. రమేష్ యువతకు పిలుపునిచ్చారు. సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "సమ్మర్ ఇంటర్న్‌షిప్ ఫెలిసిటేషన్ ప్రోగ్రామ్ 2026" సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో ఘనంగా ముగిసింది. ప్రజా సేవలో ఆవిష్కరణలు, అభ్యాసం సహకారం" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ వేడుకలో విజయవంతంగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన 50 మందికి పైగా విద్యార్థులకు సీపీ రమేష్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలను అందజేశారు.

**సోషల్ మీడియా వ్యసనానికి దూరంగా ఉండాలి**

ఈ సందర్భంగా సీపీ రమేష్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారి ఇంటర్న్‌షిప్ అనుభవాలను వారు పాఠాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం ద్వారా సోషల్ మీడియా వ్యసనం నుంచి బయటపడొచ్చని సూచించారు. ఆత్మవిశ్వాసం, వినయం, నిబద్ధతలే విజయానికి మూలస్తంభాలని పేర్కొన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా సైబరాబాద్ పోలీసులు అందిస్తున్న పౌర–కేంద్రీకృత సేవలపై విద్యార్థులు తమ సానుకూల అభిప్రాయాలను ఫీడ్‌బ్యాక్‌ను పంచుకోవాలని కోరారు.

ఇంటర్న్‌షిప్ కాలంలో తాము రూపకల్పన చేసిన వినూత్న ప్రాజెక్టులు, సాంకేతిక పరిష్కారాలను విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించారు. నిజజీవితంలో ఎదురయ్యే సవాళ్లకు సాంకేతికతను జోడించి వారు ప్రదర్శించిన ప్రతిభ, సృజనాత్మకత, టీమ్‌వర్క్ అక్కడ ఉన్నవారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం సైబరాబాద్ అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, సీటీసీ ఏసీపీ గంగారాంల పర్యవేక్షణలో, సైబర్ సెక్యూరిటీ కన్సల్టెంట్స్ భానుమూర్తి, మగులూరి అమూల్య, కుసుమ సాయి మార్గదర్శకత్వంలో విజయవంతంగా సాగింది. కార్యక్రమం ముగింపులో ఎస్‌సీఎస్‌సీ సీఈఓ శ్రీ నవేద్ ఆలం ఖాన్‌లు కలిసి విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్లు అందజేశారు. యువతలోని ప్రతిభను ప్రోత్సహిస్తూ, అకడమిక్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగాల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని నిర్వాహకులు తెలిపారు.

## వర్షం రాకతో అన్నదాతకు ఊరట..

**జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు!**

**గద్వాల జిల్లా ప్రతినిధి,జూలై 17నమస్తే ఉదయం)**



మొఖం చాటేసిన మేఘాలతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. వర్షం కోసం జిల్లా వ్యాప్తంగా పూజలు చేస్తున్నారు. కోలాటాలు ఆడుతున్నారు. బండపాశం వండుతున్నారు. గత కొంతకాలంగా తీవ్ర వర్షభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్న జిల్లా రైతాంగం వరుణ దేవుడు స్వల్ప ఊరటనిచ్చాడు. శుక్రవారం జిల్లాలోని అయిజ, గట్టు, ధరూర్ కేటిదొడ్డి, మల్దకల్, గద్వాల మండలాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిస్తుందిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆకాశం మేఘావృతమై, చిరుజల్లులు పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

**45 రోజుల తర్వాత మేఘావృతం..**

దాదాపు 45 రోజులుగా సరైన వర్షాలు లేక, ఎండ తీవ్రతతో పంట భూములు బీడువారుతుండటంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందింది. అటు కృష్ణా నదికి ఆశించిన స్థాయిలో వరదలు రాకపోవడం, ఇటు వర్షాలు పడకపోవడంతో సాగు పనులపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇలాంటి ఉక్కిరిబిక్కిరి పరిస్థితుల్లో.. శుక్రవారం కురిసిన తేలికపాటి వర్షం అన్నదాతల్లో కొత్త ఆశలను రేకెత్తించింది.

**పత్తి పంటకు ఆసరా**

జిల్లాలో కురిసిన జల్లులతో పత్తి పంటకు ఆసరాగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. జూన్ నెలలో దుక్కులు దున్నుకొని బావులు, బోర్ల నీళ్లతో దుక్కులు తడిపి కొందరు, వట్టి దుక్కిపై మరికొందరు పత్తి విత్తనాలు నాటారు. ఇలా జిల్లా వ్యాప్తంగా 20 వేల ఎకరాలకు పైగా పత్తి విత్తనాలు విత్తినట్లు అంచనా. అదేవిధంగా పునాస పెసర, నువ్వులు, కందుల విత్తనాలు చల్లారు. దీంతోపాటు పచ్చిరొట్ల పిల్లిపెసర, జీలుగ, జనుము విత్తనాలు చల్లారు. అయితే వర్షాలు లేకపోవడంతో మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి. భూమిలోనే ఉన్న విత్తనాలు పాడవుతున్నాయని రైతులు ఆందోళన చెందారు. శుక్రవారం కురుస్తున్న వర్షాలు అలాగే కొనసాగితే కొంత మేరకు ఉపశమనంగా ఉంటుందని రైతులు ఆశగా చూస్తున్నారు.


**ఆనందోత్సవాల్లో రైతాంగం..**

ఇప్పటికే దుక్కులు దున్ని, విత్తనాలు వేసేందుకు నేలను సిద్ధం చేసుకున్న రైతులు వానదేవుడి రాకకోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో కురిసిన వర్షం సాగు పనులకు అనుకూలంగా మారడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుణుడి కరుణతో రానున్న రోజుల్లో మరింత విస్తారంగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## ప్రమాదకరంగా గుంత ఆదమరిస్తే అంతే గుంతలు

**అంగవైకల్యమో.. లేక అనంతలోకాలకో ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా మారిన వాటర్ ట్యాంక్ గుంత.. వర్షపు నీటితో నిండిన గుంత**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17 నమస్తే ఉదయం)**



గద్వాల పట్టణం భీంనగర్ రోడ్డులో రోడ్డు పక్కన పలు కాలనీలకు త్రాగు నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన గేట్ వాల్ గుంత ప్రమాదకరంగా మారింది. శుక్రవారం సాయంత్రం కురుస్తున్న వర్షాలకు గుంత పూర్తిగా వాన నీటితో నిండుకపోయింది. ప్రస్తుతం ఇదీ వాహనదారులకు, కాలినడకన వెళ్లే ప్రజలకు తీవ్ర ప్రాణసంకటంగా మారింది. చుట్టుపక్కల మట్టి కూడా వదులై, గొయ్యి పరిమాణం మరింత పెరుగుతోంది. రహదారికి ఇంత సమీపంలో ఇంత పెద్ద గొయ్యి ఉండి, దానికి ఎలాంటి రక్షణ చర్యలు ఏర్పాటు చేయకపోవడం పట్ల పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. రాత్రి వేళల్లో వర్షం పడే సమయంలో ఈ గుంత సరిగ్గా కనిపించక వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించి గేట్ వాల్ కోసం ఏర్పాటు చేసిన గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

## విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం


**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17( ప్రభాత ఉదయం)**



ధరూర్ మండలం జాంపల్లి గ్రామంలోని ఎంపిపీఎస్ స్కూల్ లో మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో సహా గ్రామస్థులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఉచితంగా పరీక్షలు మరియు వైద్య సేవలు అందించిన ఎస్వీయస్ ఆసుపత్రి వైద్య బృందం యొక్క సేవా గుణాన్ని పాఠశాల ధరూర్ మాజీ జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రేవతి, పంచాయతీ సెక్రటరీ అశ్విని పాల్గొన్నారు.

## రైతు మోటార్ సైకిల్‌ను తగులబెట్టిన గుర్తు తెలియని దుండగులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 17 నమస్తే ఉదయం)**



కేటీ దొడ్డి మండలం మల్లాపురం తాండాలో గురువారం రాత్రి గ్రామానికి చెందిన ముడవత్ బాసు నాయక్ అనే రైతుకు చెందిన మోటార్ సైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి తగులబెట్టడంతో బైక్ పూర్తిగా కాలిపోయింది. బాధితుడు శుక్రవారం కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ పి.శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి . మల్లాపురం గ్రామానికి చెందిన బాసు నాయక్ గురువారం రాత్రి ఖా 33 + 6945 బైక్ ను ఎప్పటిలాగే ఇంటి ముందు నిలిపి ఉంచి, కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో అర్ధరాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కక్షపూరితంగానే బైక్‌కు నిప్పు పెట్టడంతో అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఇంటి పక్కన నివసించే వెంకన్న నాయక్ బైక్ కాలిపోతుండటం గమనించి బాసు నాయక్ కు సమాచారం అందించారు. అప్పటికే మోటార్ సైకిల్ మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కక్షపూరితంగానే బైక్‌కు నిప్పు పెట్టారని బాధితుడు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు.

## రోడ్డు భద్రతే లక్ష్యం.. సేవా దృక్పథంతో పనిచేయాలి

**నూతన ఆర్‌టీఓలకు డైరెక్టర్ అభిలాష్ బిస్త్,**

**హైదరాబాద్, జూలై 17నమస్తే ఉదయం)**







రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలంటే టెక్నాలజీ ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్, సమర్థవంతమైన అమలు, ప్రజల్లో అవగాహన అనే మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ పేర్కొన్నారు.తెలంగాణ రవాణా శాఖకు చెందిన ముగ్గురు రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ల (ఆర్‌టీఓలు) కోసం అకాడమీలో ఈనెల 18 తేదీ నుంచి నుండి 17వరకు నిర్వహించిన రెండు నెలల ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు సందర్భంగా శుక్రవారం అకాడమీ ఏకాశిల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన వాలెడిక్టరీ సెరిమనీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కమిషనర్ సి. రమేష్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. శిక్షణను పూర్తి చేసిన డి. జగదీష్, పి. భూషి రెడ్డి, చై సాయి చరణ్లకు డైరెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ, యూనిఫాం సర్వీస్‌లో ప్రతి నిర్ణయం ప్రజల ప్రాణాలకు, భద్రతకు సంబంధించినదని అన్నారు. అందుకే లా, ప్రొసీజర్, మోటార్ వెహికల్స్ యాక్ట్, రూల్స్పై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని సూచించారు.దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంటూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీస్ శాఖతో పాటు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ బాధ్యత కూడా అత్యంత కీలకమని తెలిపారు. 90 శాతం ప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరగవు. అయితే సమర్థవంతమైన చెకింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ, డ్రైవింగ్ లైసెన్సుల మంజూరులో నాణ్యతను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అనే మూడు స్తంభాలపై దృష్టి సారించి, టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్‌గా పనిచేస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె సూచించారు. అకాడమీలో పొందిన శిక్షణ భవిష్యత్తులో ప్రజలకు మరింత బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అడిషనల్ కమిషనర్ సి. రమేష్ మాట్లాడుతూ, గతంలో అకాడమీలో 92 మంది ఏఎంవీఐలు, అనంతరం 15 మంది రెండో బ్యాచ్ ఏఎంవీఐలకు అందించిన శిక్షణ ఫీల్డ్‌లో ఎంతో ఉపయోగపడిందని, పోలీస్ శాఖతో సమన్వయంగా సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడిందని తెలిపారు. అదే విధంగా ఈ ముగ్గురు ఆర్‌టీఓలు కూడా ఈ శిక్షణ ద్వారా మోటార్ వెహికల్స్ యాక్ట్, చట్టపరమైన అంశాలు, అమలు విధానాలపై సమగ్ర అవగాహన పొందారని, అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన ముగ్గురు ఆర్‌టీఓలు మాట్లాడుతూ, ఈ ఇండక్షన్ ట్రైనింగ్ తమలో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని మరింత పెంపొందించిందని తెలిపారు. ముఖ్యంగా అవుట్‌డోర్ ట్రైనింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్ కార్యక్రమాలు తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. ఈ ముగింపు సమావేశంలో కోర్సు కో ఆర్డినేటర్ వేమా శ్రీనివాసరెడ్డి 2 నెలల శిక్షణ గురించి వివరించారు. ఔట్ డోర్ ఏ డి రాంబాబు రెండు నెలల శిక్షణ విజయవంతం కావటానికి సహకరించిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డా. చేతన, ఐపీఎస్, కవిత, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, ఆర్‌టీఓ రఘునాథ్ గౌడ్ ఎం వి ఐ శీతల , డీఎస్పీ రామారావు,బి కృష్ణ ఆర్ ఐ రామకృష్ణ, అకాడమీ, ట్రాన్స్‌పోర్ట్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ శిబిరాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 17 నమస్తే ఉదయం):**



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ శిబిరాలను శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరాల నిర్వహణ తీరును పరిశీలించి, బీఎల్వోలు అధికారులతో మాట్లాడారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రభుత్వం గడువు పొడిగించిన నేపథ్యంలో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.బీఎల్వోలు, బీఎల్ఏలు సంబంధిత సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్, అదనపు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పటాన్‌చెరు, ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్) అమీన్‌పూర్, తహసీల్దార్ అమీన్‌పూర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఏఎంసీ అమీన్‌పూర్, బిఎల్ఓ సూపర్వైజర్ లు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.